పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

కామారెడ్డి, మార్చి 1 : ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఇంటర్, పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, ఈ నెల 19 వరకు ఇంటర్, 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు కొనసాగుతాయన్నారు. ఇందుకోసం అధికారులు అవసరమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందు కోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని చెప్పారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ.. సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాల్ ప్రాక్టీస్‌కు ప్రయత్నించిన ఇద్దరు జూనియర్ లెక్చరర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టినట్లు చెప్పారు. సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జడ్పీ సీఈవో చందర్, డీఐఈవో షేక్ సలాం, డీఈవో రాజు, డీపీవో శ్రీనివాస్‌రావు, విద్యుత్ ఈఈ రమేశ్‌బాబు, అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎస్ శాంతికుమారి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

గర్భిణుల్లో రక్తహీనత రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మార్చి 1 : గర్భిణుల్లో రక్తహీనత సమస్య రాకుండా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి డీఎంహెచ్‌వో వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలపై కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణుల నమోదును క్రమంతప్పకుండా చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు అందించాలని సూచించారు. రాష్ట్రీయ బాల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పరీక్షలు చేసి రికార్డులను నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. 0-5 ఏండ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయించి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు శోభారాణి, చంద్రశేఖర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కామారెడ్డి/ఎల్లారెడ్డి రూరల్, మార్చి 1: జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని మొత్తం 37 సెంటర్లలో 9713 మంది జనరల్, వొకేషనల్ విద్యార్థులకు గాను 9312 మంది హాజరయ్యారు. 401 మంది గైర్హాజరయ్యారని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌ను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తనిఖీ చేశారు. కేంద్రంలోని మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఎల్లారెడ్డిలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఇంగ్లిష్ పరీక్షకు ఆదర్శ పాఠశాలలో 252 మందికి గాను పది మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 242 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 247 మందికి గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా 245 మంది హాజరైనట్లు తెలిపారు. వోకేషనల్ పరీక్షకు మొత్తం 39 మంది విద్యార్థులకు గాను ఎనిమిది మంది గైర్హాజరు కాగా 31 మంది హాజరైనట్లు తెలిపారు.

ఐదుగురికి జరిమానా

గాంధారి, మార్చి 1: మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. మండలానికి చెందిన ఆత్మారామ్, కైతి సాయిలు, గడ్డం శంకర్, మంజ గోవింద్, ఒడుసుల సాయిలు ఇటీవల ఇటీవల మద్యం తాగి పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసి ఎల్లారెడ్డి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి వారికి జరిమానా విధించారని చెప్పారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

పిట్లం, మార్చి 1: పిట్లం ప్రభుత్వ దవాఖాన ఆవరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు భాస్కర్‌డ్డి 55 మందిని పరీక్షించారు. వారిలో ఐదుగురికి ఆపరేషన్ అవసరం అని, 12 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక వాహనంలో బోధన్ లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. శిబిరంలో డాక్టర్ సమద్, వైద్యసిబ్బంది శైలజ, లయన్స్ సభ్యులు కాశీరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్న పోలీసులు

పిట్లం, మార్చి 1: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని పోలీసులు సూచించారు. పిట్లం హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్ పలువురు సిబ్బందితో కలిసి శుక్రవారం పిట్లం శివారులోని పిట్లం – బాన్సువాడ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని వారిని జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బుచ్చయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన బ్యాంకు ప్రతినిధులు

బాన్సువాడ రూరల్, మార్చి 1 : ఆర్థిక అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సహకార బ్యాంకు బాన్సువాడ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ సంజీవ్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డితో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అంజయ్య, సతీశ్ కుమార్, అధ్యాపకులు నరేందర్, సుంక్యా, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం ప్రారంభం

దోమకొండ, మార్చి 1 : మండల కేంద్రంలోని అంగడిబజార్ రోడ్డులో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లు కార్యక్రమాన్ని ఏడీఈ కిరణ్ చైతన్య, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ప్రజాప్రతినిధులు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు. మార్చి నుంచి జీరో బిల్లుగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శారద, ఎంపీడీవో గణేశ్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీరో బిల్లును అందజేస్తున్న అధికారులు

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

కామారెడ్డి, మార్చి 1 : మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఏసుబాబు, నరేశ్ మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడినట్లు తెలిపారు. కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యంతాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.

ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభం

నస్రుల్లాబాద్, మార్చి 1 : మండలంలోని దుర్కి గ్రామంలో ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సేవ చేయడం విద్యార్థులకు లభించిన అదృష్టమన్నారు. గ్రామంలోని ప్రజలకు మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి ఉండేలా ప్రజలను చైతన్యం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, ఉపాధ్యాయులు వెంకట్రావ్, బట్టు విఠల్, శ్రీనివాస్, అంబయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

బీబీపేట్, మార్చి 1 : మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫోన్ పోయింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీస్‌లు సీఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఎస్సై ప్రభాకర్ బాధితుడికి పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ అందజేశారు.

రైతులకు మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన

భిక్కనూరు, మార్చి 1 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మొబైల్ యాప్ గురించి రైతులకు కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ జీడిమెట్ల కేంద్రం అధికారిణి సునీత శుక్రవారం అవగాహన కల్పించారు. జాతీయ పురుగు, తెగులు నిఘా సంస్థ వారు రూపొందించిన మొబైల్ యాప్ వినియోగంపై పది మంది రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రైతులతో కలిసి సహాయ వ్యవసాయాధికారులతో పొలాలకు వెళ్లారు. ఈఎన్ పాస్ మొబైల్ యాప్ ద్వారా చీడ పీడలను గుర్తించి వాటి నివారణకు సంబంధించిన మందుల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, ఏవో రాధారెడ్డి, సస్యరక్షణ అధికారులు నీలరాణి, స్వేత, సుధా, రైతులు సంతోష్‌రెడ్డి, నరేశ్, స్వామి, శ్రీకాంత్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులను వేధిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

భిక్కనూరు, మార్చి 1 : పెద్దమల్లారెడ్డి గ్రామంలో విద్యార్థినులను వేధిస్తున్న ఆకతాయిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. కంచర్ల గ్రామం నుంచి పెద్దమల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థినులను పెద్దమల్లారెడ్డికి చెందిన ముగ్గురు తరుచూ వేధిస్తున్నారు. ఈ విషయంపై బాలికల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

నస్రుల్లాబాద్, మార్చి 1 : మండల కేంద్రానికి చెందిన కటికె మోహన్ (40) శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మోహన్ కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలై మతిస్థిమితం కోల్పోయాడు. మద్యానికి బానిసై, అప్పులు ఎక్కువయ్యాయని, తాను చనిపోతానని ఆయన భార్యతో అనేవాడని తెలిపారు. తన భార్య వేరే గ్రామానికి వెళ్లగా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరు గ్యారెంటీల అమలుకు ఆపసోపాలు

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బాన్సువాడ, మార్చి 1 : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసేందుకు ఆపసోపాలు పడుతుందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. బాన్సువాడలో ని బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రైతులు, ప్రజల తాగు, సాగునీటిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్పా చేసిందేమీ లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇబ్బందులు తలెత్తితే శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. గతంలో పనిచేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు జహీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. రాజకీయం వేరు, పరిపాలన వేరు అనుకునే నరేంద్రమోదీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గాన్ని కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఫోర్‌లైన్లుగా రోడ్లను అభివృద్ధి చేశారని తెలిపారు. దీంట్లో భాగంగానే సంగారెడ్డి, నాందేడ్, అకోలా రోడ్డును సుందరంగా తీర్చిదిద్దారని చెప్పారు. ప్రస్తుతం జుక్కల్, ఆందోల్‌కు చాలా సులువుగా వెళ్లవచ్చని అన్నారు. ప్యాడి పర్చేస్ కుంభకోణంలో వసీ అనే వ్యక్తిని అరెస్టు చేశారని చెప్పారు. కానీ.. తెరవెనుక ఇంకా చాలామందిని విచారించాల్సి ఉందన్నారు. బాన్సువాడలోని స్ప్రాట్ మైండ్ స్కూల్‌లో మతరమైన భావజాలం చూపిస్తుందని, ఈ విషయంపై రాష్ట్ర ఎడ్యుకేషన్ ఉన్నతాధికారిణి దేవసేనకు పిర్యాధు చేశామని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, పైడి ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, సాయిలు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, హన్మాండ్లు యాదవ్, భూపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శంకర్ గౌడ్, సోషల్ మీడియ ఇన్‌చార్జి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

విజయ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

ఎల్లారెడ్డి/ గాంధారి, మార్చి 1: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిలోని గాంధీచౌక్, గాంధారిలో శుక్రవారం నిర్వహించిన విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరూ నమ్మరని అన్నారు. దేశ ప్రజలు మరోసారి మోదీ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతారా, నాయకులు యెండల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, ఆలె భాస్కర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు రాక.. గ్రామాల్లో తాగునీటి కటకట

మండలంలో ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కావడం లేదు. దీంతో నీటి కటకట ఏర్పడుతున్నదని ప్రజలు వాపోతున్నారు. ఎండల తీవ్రత పెరగడంతో బోరుబావుల నుంచి సైతం నీరు సరిగా రావడం లేదన్నారు. మండల కేంద్రంలోని ఓ బోరు మోటరు వద్ద నీటి కోసం ఇలా ప్రజలు వేచిచూస్తున్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- పెద్ద కొడప్‌గల్, మార్చి 1

పెద్దకొడప్‌లోని ఓ బోరు మోటరు వద్ద నీటి కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

పిట్లం, మార్చి 1: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఈవో దేవీసింగ్ శుక్రవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పిట్లం గ్రామానికి చెందిన కొండ సత్యం కుమార్తె జ్ఞాపకార్థం వాటిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, సిబ్బంది రూప్‌సింగ్, బన్సీలాల్, నారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈవో దేవీసింగ్

పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా..

నిజాంసాగర్, మార్చి 1: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, గత సంవత్సరం సాధించిన ఫలితాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే.. త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ హెన్రీ, స్థానిక నాయకులు ఉన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

పాఠశాలల్లో మాక్ పోలింగ్

ఎన్నికల నిర్వహణపై అవగాహన

బిచ్కుందలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం

కొమలంచలో ఓటు వేసేందుకు నిల్చున్న విద్యార్థులు

పిట్లం/ నిజాంసాగర్/ , మార్చి 1: పిట్లం మండలంలోని పెద్దరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. ఎన్నికల నియమావళి, ఓటరు బాధ్యత, పోలింగ్ సిబ్బంది విధులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు ఎంఈవో దేవీసింగ్ తెలిపారు. విద్యార్థులు ఎన్నికల అధికారులు, ఓటర్లుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విఠల్, సీఆర్పీ గోపాల్, ఉపాధ్యాయులు రాజు, సాయిబాబా, వేదప్రకాశ్, మల్లేశ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వారిలో ముజామిల్ అనే వ్యక్తికి రోడ్డు రోలర్ గుర్తు కేటాయించగా 47 ఓట్లు వచ్చాయి. ఆయనకు అపోజిట్‌గా కీర్తన బరిలో నిలవగా 14 ఓట్లు వచ్చాయి, విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలచందర్, ఉపాధ్యాయులు మీరాన్, శ్రీరాం, సాయిలు, నర్సయ్య, మురళీధర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మాక్ పోలింగ్‌లో సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడారు. ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఎస్వీఈఈపీ కో-ఆర్డినేటర్ జి.వెంకటేశం ఆధ్వర్యంలో ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. కళాశాలలో సందడి వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు : సీడీపీవో

ఎల్లారెడ్డి, మార్చి 1: ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందు వరుసలో ఉంటున్నారని ఐసీడీఎస్ సీడీపీవో సరిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డి కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థునులు బాగా చదువుకుంటే సమాజంలో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

జొమాటో డెలివరీ బాయ్.. జేఎల్ ఉద్యోగం సాధించాడు

బల్వంత్‌రావు

ఎల్లారెడ్డి, మార్చి 1 : జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న యువకుడు జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించాడు. తాడ్వాయి మండలంలోని సంగోజివాడి గ్రామానికి చెందిన వాడికారి బల్వంత్‌రావు ఏడేండ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మూడు నెలల క్రితం నిర్వహించిన జూనియర్ లెక్చరర్ ఉద్యోగ పరీక్షలో విజయం సాధించాడు. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో ఆయన జేఎల్‌గా ఎంపిక అయ్యాడు. గతంలో ప్రకటించిన గురుకులాల టీజీటీ, పీజీటీ పోస్టులు కూడా ఆయనకు దక్కాయి. రెండు నెలలపాటు కోచింగ్ తీసుకొని ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులతోపాటు పలువురు అతడిని అభినందించారు. అతడి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

జడ్పీలకు నిధులు విడుదల చేయాలి

పీఆర్ కమిషనర్ అనితకు వినతిపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

ఎల్లారెడ్డి, మార్చి 1: జిల్లా పరిషత్‌లకు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితను నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆమెను ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.

వైభవంగా ఆలయాల వార్షికోత్సవాలు

మద్నూర్/ బిచ్కుంద/ నిజాంసాగర్, మార్చి 1: మద్నూర్‌లోని సంతోషిమాతా ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పండుగకు ముందు వచ్చే శుక్రవారం వార్షికోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటుచేశారు.

బిచ్కుందలోని లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ప్రతి ఇంటి నుంచి బోనాలను తీసి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు. మహ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో పటేల్ చెరువు ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అమ్మవారికి ఒడి బియ్యం, అభిషేకాలు, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బోనాల ఉరేగింపు కొనసాగింది.

మద్నూర్‌లోని సంతోషిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులు, బిచ్కుందలో బోనాలు ఊరేగిస్తున్న మహిళలు

జగదాంబతండాలో వాటరింగ్ డే

రామారెడ్డి, మార్చి 1: రామారెడ్డి మండలంలోని జగదాంబతండా గ్రామాన్ని ఎంపీడీవో సవితారెడ్డి సందర్శించారు. అటవీ ప్ర